Assembles Of The Living Elohim (1. Tim 3:15) India presents............

పర్ణశాలల పండుగకు ఆహ్వానము

Satyamunakai Poratam REGD. No. 67970 / 97

# సత్యమునకై పోరాటం

**Editor & Publisher:**
Bro. Isaac E. Kusuma
Malikipuram-533 253
E.G.Dist., A.P., India

**Founder&President:**
A.O.T.L.E-India
Marriage Registrar
www.aotle-india.org

E-Mail : satyamunakaiporatam@gmail.com
E-Mail : isaacekusuma@gmail.com
Phone : 98493 85038
Free Phone : 92989 03470



Regd. Monthly Newspaper 67970/97
**Postal Regd. No. H/APM/01/2011-2014**
Valid upto 12/2014
Posted on 30th of Every Month
**Annual Subscription Rs. 100/-**
To :

VOLUME : 14 AV-ETHANIM 5774 (AUG-SEPT 2013) PAGES:4 ISSUE 180,181

**హెచ్చరిక:- ఈ పత్రిక ఖండితముగా సత్యాన్వేషుల కొరకు మాత్రమే గాని క్రైస్తవ మతశాఖల వారి కొరకు కాదు**

# సకల మానవుల మూలపితరులైన ఆదాము-హవ్వల దేవుడు ఎవరు?

## (YAHWEH the CREATOR)

– ఆదియందు యెలోహీమ్ (దేవుడు) భూమ్యాకాశములను సృజించెను (ఆది 1:1) అను చక్కని వాక్యముతో పరిశుద్ధగ్రంథము వ్రాయబడినది. యెలోహీం (దేవుడు) తన స్వరూపమందు నరుని సృజించెను (ఆది 1:27) అని కూడా పరిశుద్ధగ్రంథము చెప్పుచున్నది. ఆది మానవుడైన ఆదాము యెలోహీమ్ స్వరూపములో సృజింపబడ్డాడని, అటులనే ఆదాము నుండి హవ్వ కలుగజేయబడినదని ఎంతో చక్కగా పరిశుద్ధగ్రంథము బోధిస్తున్నది. యెలోహీమ్ (దేవుడు) అనగా ఒకే ఒక్కడు. దేవుళ్ళు కారు. దేవుడు ఒక్కడే అని పరిశుద్ధగ్రంథము చెప్తుంది. ఆ దేవుని పేరు **యావె** అని కూడా గ్రంథము మనకు తెలియపరుస్తున్నది (నిర్గమ 3:15, 6:3). ఎనోషు **యావె** నామమున ప్రార్థన చేసినట్లుగా (ఆది 4:26) ఋజువు చేయుచున్నది. మన మూలపితరులైన ఆదాముకు, హవ్వకు, వారికి పుట్టిన పిల్లలైన హేబెలు-కయీనుకు, ఆఖరుకి సాతానుకి కూడా యెలోహీం (దేవుని) పేరు **యావె** అని తెలుసు (ఆది 2:7, 16, 18, 21, 3:8, 13, 14, 21, 4:1-16). సర్వమానవుల యెలోహీమైన **యావె** నరులను చేసిన తరువాత వారు సాతాను ద్వారా మోసపుచ్చబడిన తరువాత నుండి, వారిని తన ప్రేమ, ఆప్యాయతలతో సరిదిద్దుకుంటూ వచ్చుచూ నోవహు కాలమునకు నరులను నశింపజేయతలంచి, ఒక్క నీతిమంతుడగు నోవహు కుటుంబమును జలప్రళయమునుండి రక్షించి వారి ద్వారా మరళా జనములను భూమిపై విస్తరింపజేసెను. యెలోహీమైన **యావె** మొదటినుండి భూమిమీదకు తన దూతల ద్వారా దిగి వచ్చుచూ వెళ్ళుచూ ఉన్నాడు. నరులను భూమిమీదే ఆయన చేసాడు (ఆది 1:26, 27, 2:8,17, 21-25) చల్లపూట ఆదామును హవ్వను చూచుటకు యెలోహీమ్ (దేవుడు) భూమిమీదకు దిగి వచ్చుచూ ఉండెడివాడు (ఆది 3:8-24).

భూమియందంతట ఒక్క భాష ఒక్క పలుకు ఉన్న (ఆది 11:1) దినములలో సహితము యెలోహీమ్ (దేవుడు) మనుష్యులు/నరులు కట్టిన గోపురమును చూచుటకు తన దూతలతో క్రిందికి దిగివచ్చెనని పరిశుద్ధ గ్రంథము ఎంతో తేటతెల్లంగా చెపుతుంది (ఆది 11:5-9). అబ్రహామునకు ఆయన కనబడెనని, ఆయనతో మాటలాడినట్లుగా ఆదికాండము 18వ అధ్యాయం మనకు ఖండితముగా ఋజువు చేయుచున్నది. మన మూలపితరులైన ఆదాము-హవ్వల దగ్గర నుండి, కయీను-హేబెలు, షేతు, ఎనోషు మొ॥గు వారి బిడ్డలనుండి నోవహు, అబ్రహాము, ఇస్సాకు యాకోబు (ఇశ్రాయేలు) యోసేపు మొ॥గు వారినుండి ప్రవక్తయగు మోషే వరకూ పరమతండ్రియైన **యావె** నానా సమయములలో నానావిధములుగా వారితో మాట్లాడుచూ, వారికి ప్రత్యక్షమగుచూ (అబ్రాముకు మెల్కిసెదెకు రూపంలో ప్రత్యక్షమవ్వడం) తన కార్యములను జరిగించుచూ వచ్చుచుండెను. పరమతండ్రియైన **యావె** హెబ్రీయుల యెలోహీమ్‌గా పరిశుద్ధగ్రంథమందు వ్రాయబడెను. (నిర్గమ 3:18, 5:3, 7:16, 9:4,13, 10:3) సర్వమానవుల మూలపితరులైన ఆదాము-హవ్వల యెలోహీమ్ హెబ్రీయుల యెలోహీమ్ మాట్లాడిన భాష హెబ్రీ; గ్రంథము వ్రాయించింది కూడా హెబ్రీలోనే; హెబ్రీ మూల భాష; ఆయన పేరు కూడా హెబ్రీలోనే చెప్పబడినది. యోద్.హె.వావ్.హె (యావె) అని చెప్పాడు. **అయహ అషేర్ అయహ** అంటే నేను నేనే అని మోషేతో యెలోహీమ్ చెప్పాడు. విశ్వాసులకు తండ్రియైన అబ్రాహాముకు యెలోహీమ్ **యావె**. విశ్వాసులకు తండ్రియైన అబ్రాహాము, నోవహు, హేబెలు, షేతు, ఎనోషు మొ॥గు **యావె** భక్తులంతా ఆయనకు బలిపీఠములు కట్టి ఆయనకు దహనబలులు అర్పించారు (ఆది 4:2-5, 26, 8:20) విశ్వాసమునకు తండ్రియైన అబ్రాహామును పరమతండ్రియైన యావె పిలిచి తన దేశమునుండి, బంధువులయొద్దనుండి, తండ్రి ఇంటనుండియు బయలుదేరుమని చెప్పగా అబ్రాహాము బయలుదేరాడు. పరమతండ్రియైన **యావె** అబ్రాహామునకు ప్రత్యక్షము కాగా షెకెములో (ఆది 12:6-8), హెబ్రోనులో (ఆది 13:3,4,18) మోరియా పర్వతముపై (ఆది 22:2,9) పరమతండ్రియైన యావెకు బలిపీఠములు కట్టి ఆయనకు బలులు అర్పించెను. గనుక సర్వశక్తిగల **యావె** ఆదాము దగ్గరనుండి అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు (ఇశ్రాయేలు) వారందరికీ **యావె** అను నామమున తెలియపరచబడెను (నిర్గమ 6:2,3 వచనాలు) ఇవి తెలుగు తర్జుమాలలో తప్పుగా వ్రాయబడినవి కాని యూదుల తర్జుమాలలో కరెక్టుగా వ్రాయబడినవి. దయచేసి ఆ లేఖనములను చూడవలసినదిగా కోరుచున్నాను.

ఆదాము దగ్గర నుండి భక్తులందరికీ ఆయన **యావె**గా తెలుసు. అబ్రాహాము-శారాలకు సహితము ఆయన పేరు **యావె** అని తెలుసు. అబ్రాహాము భార్య శారాయి దాసియైన హాగరుకు కూడా **యావె** తెలుసు. హాగరు కుమారుడైన ఇష్మాయేలుకు పరమతండ్రి అంటే **యావె** అని తెలుసు (ఆది 16:1-16). హాగరు పరమతండ్రియైన **యావె**కు ప్రార్థనచేసినది (ఆది 16:7-16). అలా అబ్రాహాముకు ఇష్మాయేల్ ద్వారా ముస్లిం, అరబ్బు సంతానం ఒక ప్రక్క, ఇశ్రాయేలీయులు మరో ప్రక్క, అన్యులు రకరకాలుగా మొత్తం ప్రపంచంలోని ప్రజలందరికీ విశ్వాసమునకు తండ్రిగా అబ్రహాము పిలువబడ్డాడు. గనుక ఆదాము-హవ్వల నుండి వచ్చిన ఈ జనాంగము అంతటికీ పరమతండ్రి మరియు యెలోహీమ్ (దేవుడు) ఒక్కడే. ఆయనే సర్వశక్తిమంతుడైన **యావె.**

యావె(YAHWEH) అనగానే, అనగా ఆయన పేరు ఉచ్చరించడానికే ఇశ్రాయేలీయులకు మహాభయం అందుకే వారు అదోనై, హషేమ్, మొ॥గు పదములతో ఆయనను జ్ఞాపకం చేసుకుంటారు. వారి గ్రంథాలలో కూడా ఈ పేరు ఉన్నచోట అదోనై అని, హషేమ్ అని వ్రాసుకున్నారు. కాని నిర్గమ 3:15 దగ్గర మాత్రం యావె (YAHWEH) అనే ఉంటుంది. ఈ పేరును ఇశ్రాయేలీయులు చాలా తక్కువగా ఉపయోగిస్తూ ఉంటారు. వారి ప్రధానయాజకుడు పాపప్రాయశ్చిత్తార్థదినమున మాత్రమే ఉచ్చరిస్తాడు. అయితే పరమతండ్రియైన యావె వారికి అలా చెప్పలేదు (సంఖ్యా 6:26) ఇశ్రాయేలీయులను దీవించునప్పుడు తన నామమును **యావె** ఉచ్చరించుటవలన ఆశీర్వాదము కలుగునని కూడా చెప్పబడినది. ఆయన నామమును వ్యర్థముగా ఉచ్చరింపవద్దని (నిర్గమ 20:7, ద్వితీ 5:11) చెప్పాడు గాని, ఆయన నామమును ఉచ్చరింపవద్దని ఆయన చెప్పలేదు. గనుక అదోనై, హషేమ్, అని తర్జుమా చేసుకుని వాళ్లు అలా పిలుచుకోవడం అది వారి తప్పే గాని అది యావె తప్పుకాదు. ఈ **యావె** అనే పేరును ఇశ్రాయేలీయులు అదోనై, హషేమ్ అని పిలుచుకుంటుంటే, తర్జుమాదారులు రకరకాలుగా మార్పుచేసేసి వాళ్ళకు ఇష్టమైన రీతిలో వారు పిలవడం మొదలుపెట్టారు. అట్టివాటిలోనుండి వచ్చినవే ఇహొవ (IEHOVA) యెహొవ, జెహొవ, THE LORD మొ॥గు పదములు. అవి తర్జుమా పొరపాట్లు. అదేవిధంగా యషువ అనేపేరు కూడా ఈసోస్ అని, ఈసస్ అని జీసస్, ఈసా, యేసు మొ॥నవి అన్నీ తర్జుమా పొరపాట్లు.

ఆరవ శతాబ్దం వరకూ **"అల్లాహ్"** అనే పేరుతో బైబిలు తర్జుమా కాలేదు. అల్లా అంటే అరబ్బీలో దేవుడు అనే అర్థం. అంతేగాని అది దేవుని పేరు కాదు. దేవుని పేరు **యావె**. దీనిని కాదనడానికి ప్రపంచములో ఎవ్వరూ సరిపోరు. పరిశుద్ధగ్రంథమే దానికి ఋజువు గనుక ప్రపంచంలోని ప్రజలందరికీ **యావె**యే యెలోహీమ్ (దేవుడు) యషువ మెస్సీయ అందరికీ **యావె** (అ॥కార్య 10:36, రోమా 10:9, 12, 13, రోమా 3:29)

**రోమా 3:29** దేవుడు యూదులకు మాత్రమే దేవుడా? అన్యజనులకు దేవుడు కాడా? అవును అన్యజనులకును దేవుడే. గనుక దేవుడు ఒక్కడే. ఆయన అందరికీ దేవుడే. ఆయనే **యావె** YAHWEH.

యెలోహీమ్ (దేవుడు) దిగివచ్చు దేవుడు అని పరిశుద్ధ గ్రంథము (బైబిలు) ఖండితంగా చెప్తుంది. (ఆది 3:8, ఆది 11:7,9, ఆది 18:1-3, యోబు 9:8, యోహాను 3:12,13, అ॥కార్య 7:32-34, యోహాను 6:41-44) మొ॥గు వచనములన్నియు దేవుడు దిగి వచ్చుచున్నవాడని ఋజువు చేస్తున్నాయి.

దేవుడు దిగి రాడు, దేవుడు మానవుడు కాడు, మానవునిగా రావలసిన అవసరత ఆయనకు లేదని సాతాను బోధిస్తున్నది. ఇదే సాతానుబోధ క్రైస్తవులం అని చెప్పుకునే వారిలోనూ ఉన్నది. త్రిత్వం, దిత్వం మొ॥గు దయ్యపు సిద్ధాంతములను ఋజువు చేయడానికి సాతాను సేవకులు అల్లుచున్న అల్లికలు అవి. వాక్యము వేరు, వాక్య సారాంశము వేరు. Core of the Subject చూసుకునే వాడు ఎవడైనా యషువను యావె అని చక్కగా గ్రహిస్తాడు. అది తెలియని వానికి ఎన్ని వాక్యాలు చూపించినా, ఎంత చెప్పినా ప్రయోజనము ఉండదు. అట్టివాళ్లతో వాదన కూడా అనవసరం.

"పరిశుద్ధాత్మ వలన తప్ప ఎవడును యషువను యావె అని చెప్పలేడని నేను మీకు తెలియజేయుచున్నాను" అని 1కొరింథీ 12వ అధ్యాయములో వ్రాయబడింది. ఇది తెలుగు బైబిల్లో

కాదు "The Hebrais Roots Version" లో చూడండి.

And neither is a man able to say that YHWH is YAHSHUA except by the Ruach HaKodesh. 1Cor 12:3. Aramaic English New Testament (AENT)లో అ॥కార్య 10:36 ఏమని వ్రాయబడిందో మీకు తెలుసా?

Y'Shua the Mashiyach He is master YHWH of all. Acts 10:36

లూకా 2:11THRVSలో ఏమని ఉందో మీకు తెలుసా?

For to you are born today in the city of Dawid the Saviour, who is YHWH the Messiah. డైరెక్టుగా దేవుడే శరీరం ధరించి భూమి మీదకి వచ్చాడని తను చేయవలసిన పనులన్నీ చేసి వాటిని ముగించాడని చెప్పుంటే, దేవుడు రాడు, రాకూడదు అంటూ సాతాను బోధలు ఏమిటి? ఇలాంటి సాతాను బోధనలన్నిటినీ ఇంతవరకూ అధిగమించకుండా ఉండే ఈ క్రైస్తవ్యము ఎలా పరలోకం చేరడానికి ప్రయత్నిస్తున్నది? ఆలోచించండి. ఎక్కడవేసిన గొంగళి అక్కడే ఉంది అన్నట్లు క్రైస్తవ బోధకులు, విశ్వాసులు ఉంటుంటే, కనీసం బైబిలు పరిశీలించకుండా వాళ్ళు నమ్మిన అబద్దాలలోనే జీవిస్తుంటే వీళ్లకి పరలోకం ఎలా దొరుకుతుంది?

ఈ మధ్యకాలంలో ముస్లింలు అల్లాయే దేవుడని, బైబిలు తప్పు అని, మహమ్మద్ ప్రవక్త గూర్చి బైబిల్లో వ్రాయబడిందని, మహమ్మద్ మోషేలాంటి ప్రవక్తని, ఆదరణకర్త అని తప్పుడు బోధనలు చేస్తూ జ్ఞానంలేని క్రైస్తవులను ముస్లిమ్స్‌గా మార్చుతున్నారు. వీళ్లకోసం ప్రత్యేకంగా thebibleorthequran అనే ఫేస్‌బుక్ పెట్టి వరుసగా వారి తప్పుడు బోధను ఖండిస్తూ వస్తున్నాము. మొదట్లో వాళ్లు చాలా హడావుడి చేసారు. బైబిలును ఎంత నీచంగా విమర్శిస్తారో? బైబిలును తప్పు అని చెప్పడానికి ఎంతో ఆతురతపడతారో మీలో చాలామందికి తెలియదు. యషువమెస్సీయను దేవుడే కాదని, కేవలం ఆయన ఒక మానవుడు/నరుడు/ప్రవక్త/దాసుడు అని "యెహోవా సాక్షులు" అనే సాతాను బోధకులవలె చెపుతారు. వాళ్ళకు కౌంటర్‌అటాక్ ఇచ్చి దెబ్బ-దెబ్బగా నిలబడ్డాము. అల్లా అంటే అరబ్బీలో కేవలం దేవుడు అని మాత్రమే గాని అది దేవుని పేరు కాదని, ఆదాము నుండి ఇప్పటివరకూ ఇక ఈ సృష్టి అంతం అయ్యేవరకూ దేవుని పేరు **యావె**యే గాని మరేది కాదని లేఖనముల ద్వారా (నిర్గమ 3:15, జెకర్యా 14:9 + రోమా 9:17) ఋజువుచేసుకుంటూ వచ్చాము. ఇంతవరకూ వాళ్ళు వ్రాస్తున్న ప్రతీదానికీ కౌంటర్ ఇమేజెస్ పెట్టి వాళ్ళ తప్పుడు బోధను ఖండిస్తూ వచ్చాము. వాళ్ళ ఇంటర్నేషనల్ ఉపదేశకులైన అహమ్మద్ దీదాత్, జాకీర్ నాయక్, బ్రదర్ షఫీ మరియు మరికొందరు, వీరంతా అబద్దపు బోధకులని తెలియజేయడం జరిగింది. అంత అత్యవసరమైతే వాళ్ళలో ఘనులైన వాళ్ళెవరున్నా వారితో నేను డిబేట్ చేస్తానని చెప్పడం కూడా జరిగింది. ఇందు నిమిత్తం అప్పుడే 5సార్లు ఖురాన్ చదివాను. మహమ్మద్ జీవిత చరిత్ర చదివాను. ఇంకా అనేకమైన వారి మెసేజెస్, సి.డిలు చూడడం కూడా జరిగింది. యషువ మెస్సీయ తప్ప ప్రపంచానికి వేరే రక్షకుడు లేదని చెప్పడం జరిగింది. ఆయన శరీరం ధరించి వచ్చిన యెలోహీమ్ (దేవుడని) ఘంటాపథంగా చెప్తున్నాము. ఎలాంటి తర్క వితర్కాలు చేసినా వాటిని ఖండిస్తూ యషువ మెస్సీయయే యెలోహీమ్ అని బోధిస్తున్నాము. మీలో ఆసక్తిపరులెవరైనా వుంటే thebibleorthequran ఫేస్‌బుక్‌లోకి రండి. అక్కడ జాయిన్ అయ్యి చూడండి. యషువ మెస్సీయ తప్ప ఈ లోకానికి వేరే దిక్కు లేదని నరికి-నరికి మరీ బోధిస్తున్నాను చూడండి. రీసెంట్‌గా కొంతమంది ముస్లిమ్స్‌ని మా ఇంటికి పిలిచి వారితో మాట్లాడాను. వారు చేస్తున్న పొరపాట్లు, అబద్ధపు ప్రకటనలు (బోధ) ఏమిటో వారికి చూపించాను. వారు బైబిలుపై అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పడం జరిగింది. ఇలాంటి వాళ్ళంతా క్రైస్తవ ప్రపంచంలో తోడేళ్ళుగా ఎందుకు ప్రవేశించారో తెలుసా? క్రైస్తవులం అని చెప్పుకుంటున్నవారిలో సత్యము లేనందున. వాక్యం తీసి సమాధానం చెప్పే దమ్ములేనందున. అబద్దబోధలను నమ్మినందున; సమాజమును ఎదిరించలేనందున; పరిశుద్ధాత్మశక్తి పొందనందున; వాక్యములో శక్తిని జెనరేట్ చేయలేని అసమర్ధులైనందున; ఇలాంటి వాళ్ళ ఆటలు-ఆగడాలు సాగుతున్నాయి.

యషువ మెస్సీయ యెలోహీమ్ (దేవుడు) కాదు అని ముస్లిమ్స్ అంటున్నప్పుడు, కాదు ఆయన దేవుడే అని క్రైస్తవబోధకులు ఎందుకు ఋజువు చేయలేకపోతున్నారు అంటే వీళ్ళు త్రిత్వము-దిత్వము అనే తప్పుడు సిద్ధాంతాలు నమ్మారు గనుక: యెలోహీమ్ (దేవుడు) ఒక్కడే, ఆయనే దిగివస్తూవుండేవాడు మెల్కిసెదెకు రూపంలో అబ్రహాముకి కనిపించింది ఆయనే, ఆదాము దగ్గరకు చల్లపూటను వచ్చింది ఆయనే, బాబెలు గోపురాన్ని పడగొట్టడానికి వచ్చింది ఆయనే, అబ్రహాము దగ్గరకు వచ్చి విందు ఆరగించింది ఆయనే, సొదొమ-గొమొఱ్ఱాల మొరవిని దిగి వచ్చింది ఆయనే, సముద్రతరంగాల మీద నడిచింది ఆయనే, మనుష్యులతో నివాసం చేస్తున్నది ఆయనే, పరలోకంలో నుండి దిగివచ్చిన జీవాహారం ఆయనే, చనిపోయింది ఆయనే, లేచింది ఆయనే, ఆయనకు **యావె** అనే పేరుతో 200 పైగా బిరుదులు కలిగివున్నవాడు ఆయనే అని ఎందుకు చెప్పలేకపోతున్నారు? ఎందుకు భయపడిపోతున్నారు? వాక్యంలో దమ్ములేక ఇశ్రాయేలీయుల పెద్దలైయుండి గొల్యాతు సవాళ్ళకు భయపడిపోతున్నట్లుగా ముస్లిమ్స్‌కి పరమతండ్రి బిడ్డలు భయపడడమా? సిగ్గుచేటు సిగ్గుచేటు

- మోషే ఫరోకి దేవుడు
- యషువ మెస్సీయ సర్వప్రపంచానికి రక్షకుడు
- అపోస్తలుడైన సౌలు రాజుల యెదుట, ఘనుల యెదుట నిలబడిన పరమతండ్రి సేవకుడు
- షద్రకు మెషెకు అబేద్నెగోలు రాజ్యాన్నే గడగడలాడించిన గొప్ప భక్తులు
- దానియేలు ఎలాంటివాడు? సంసోను ఎలాంటివాడు?
- బైబిల్లో వ్రాయబడిన యావె సేవకులు (హెబ్రీ 11వ అధ్యాయము) భక్తులు, ప్రవక్తలు ఎలాంటివారు? పత్రిక చదువుతున్న మీరు ఎలాంటివారు?
- తనపనిలో నిపుణత గలవానిని చూచితివా? అల్పులైన వారియెదుట కాదు వాడు రాజుల యెదుటనే నిలుచును. సామెతలు 22:29
- అపోస్తలుడైన సౌలును పరమతండ్రి ఎందుకు ఎన్నుకున్నాడు చదవండి ఈ వాక్యాలు : అ॥కార్య 9:15,16, 22వ అధ్యాయం, 26వ అధ్యాయం చదవండి. తనని ఎన్నుకొని పని అప్పగించాడు. అపోస్తలుడైన సౌలు మరణం వరకూ నమ్మకంగా తనకు అప్పగించిన పని చేసాడు. క్రైస్తవ బోధకుడా? నీవు చేస్తున్నపని ఏమిటి? దేని నిమిత్తం నీవు నియమింపబడ్డావు?

ప్రపంచానికి యావె ఒక్కడే యెలోహీమని, ఆయన ద్వారా తప్ప రక్షణ లేదని బోధించలేని మీరు ఏ రకం బోధకులు? ఏ రకమైన విశ్వాసులు? నేడైనా ఆలోచించండి, నడుం కట్టుకొని నిర్భయంగా సత్యాన్ని బోధించండి. పరమతండ్రియైన యావె మిమ్మును దీవించును గాక!!

# కౌజుపిట్టగాళ్ళు పాస్టర్లా? యాజకులా? సిగ్గుచేటు-సిగ్గుచేటు

**యిర్మీయా 17:10 – న్యాయవిరోధముగా ఆస్తి సంపాదించుకొనువాడు తాను పెట్టని గుడ్లను పొదుగు కౌజుపిట్టవలె నున్నాడు; నగము ప్రాయములో వాడు దానిని విడువవలసివచ్చును; అట్టివాడు కడవటి వాటిని విడచుచు అవివేకిగా కనబడును.**

ప్రియ సహోదరీ, సహోదరుడా!

-ఒక పోలీస్‌స్టేషన్ ప్రక్కన ఇంకో పోలీస్‌స్టేషన్‌ని మీరెప్పుడైనా చూసారా? ఒక మండల ఆఫీసు ప్రక్కన ఇంకో మండల ఆఫీస్? ఒక ఆర్.డి.ఒ ఆఫీస్ ప్రక్క ఇంకో ఆర్.డి.ఒ ఆఫీస్? ఒక కలెక్టరేట్ ప్రక్కన ఇంకో కలెక్టరేట్? ఎప్పుడైనా ఎక్కడైనా మీ జీవితంలో చూసారా? చూడలేదు, చూడలేరు. చూడబోరు కూడా: అవునా? కాని ఒక చర్చి ప్రక్కనే ఇంకో చర్చి చూడగలరు. ఎందుకో తెలుసా? అది వాక్యం చెప్పినట్లు కౌజుపిట్టగాళ్ళు చేసే పని. విశ్వాసులకి వాక్యజ్ఞానం లేకపోవడం వలన ఇలాంటి కౌజుపిట్ట సంఘాలు వెలుస్తూ ఉంటాయి. వాటిని కట్టేవాడు, నడిపించేవాడు సాతానే గాని పరమతండ్రియైన యావె కాదు. కౌజుపిట్ట సంఘములు అంటే ఇలాగే ఉంటాయి.

# బైబిల్ మరియు భారతీయ శిక్షాస్మృతి-2

## The Bible and the Indian Penal Code-2

లంచం గూర్చి బైబిలేమి చెప్తుంది? కొన్ని వాక్యాలు చూద్దామా!

| | | |
|---|---|---|
| నిర్గమ 23:8 | : | లంచము తీసుకొనకూడదు, లంచము దృష్టిగలవానికి గ్రుడ్డితనము కలుగజేసి నీతిమంతుల మాటలకు అపార్థము చేయించును |
| ద్వితీ 16:19 | : | లంచము పుచ్చుకొనకూడదు ఏలయనగా లంచము జ్ఞానుల కన్నులకు గ్రుడ్డితనము కలుగజేయును నీతిమంతుల మాటలకు అపార్థము పుట్టించును |
| కీర్తనలు 26:10 | : | వారి చేతిలో దుష్కార్యములు కలవు. వారి కుడిచెయ్యి లంచములతో నిండియున్నది |
| సామెతలు 17:8 | : | లంచము దృష్టికి మాణిక్యమువలె నుండును అట్టివాడు ఏమిచేసినను దానిలో యుక్తిగా ప్రవర్తించును |
| సామెతలు 17:23 | : | న్యాయవిధులను చెరుపుటకై దుష్టుడు ఒడిలోనుండి లంచము పుచ్చుకొనును |
| సామెతలు 29:4 | : | లంచములు పుచ్చుకొనువాడు దేశమును పాడుచేయును |
| యెషయా 1:23 | : | నీ అధికారులు ద్రోహులు దొంగల సహవాసులు వారందరు లంచము కోరుదురు బహుమానములకొరకు కనిపెట్టుదురు తండ్రిలేనివారి పక్షమున న్యాయము తీర్చరు, విధవరాండ్ర వ్యాజ్యెము విచారించరు |
| యెషయా 5:23 | : | వారు లంచము పుచ్చుకొని దుష్టుడు నీతిమంతుడని తీర్పు తీర్చుదురు నీతిమంతుల నీతిని దుర్నీతిగా కనబడచేయుదురు |
| యెహెజ్కేలు 22:12 | : | నన్ను మరిచిపోయి నరహత్యకై లంచము పుచ్చుకొనువారు నీలో నున్నారు. |

-పై వచనాలను బట్టి లంచం అంటే ఏమిటో? లంచం ఇచ్చేవాడు ఎందుకు ఇస్తాడో? తీసుకునే వాడు ఎందుకు తీసుకుంటాడో మనకు చాలా తేటతెల్లంగా అర్థం అవుతుంది.

పరమతండ్రియైన యావె లంచం పుచ్చుకొనువాడు కాదు అని 2దిన 16:7 చెపుతుంది. పరమతండ్రియైన యావె బిడ్డలు లంచం తీసుకోరు. సవాల్‌గా ఉంటారు. ఉదా: మోషే సంఖ్యా 16:15లో చెప్తున్నాడు. అదేవిధంగా ప్రవక్త సమూయేలు కూడా 1సమూ 12:3లో చెప్తున్నాడు. లంచము నసహ్యించుకొనువాడు బ్రతుకును అని సామెతలు 15:27 చెప్తుంది. లంచాలు తీసుకోవద్దని బాప్తిస్మమిచ్చు యోహాను సహితం బోధించాడు లూకా 3:12-14., లంచం పుచ్చుకొనని వానికి దీవెనలు ఉంటాయని యెషయా 33:15 బోధిస్తుంది.అయితే లంచం తీసుకునేవాళ్లు న్యాయాన్ని త్రిప్పివేస్తారు. సమూయేలు కుమారులు లంచం తీసుకొని అదే పని చేసారు. 1సమూ 8:3.

పరమతండ్రిని నమ్ముతున్నామని చెప్పేవారు సహితం లంచాలు యిచ్చి సత్యాన్ని అసత్యంగా మార్చుతున్నారు. అది 2010 సం॥ము పర్ణశాలల పండుగ సమయం మేము ఎంతో మందిని (కనీసం 500 మందికి) ఆహ్వానం పంపించి చాలా డబ్బును ఖర్చుపెట్టి 8రోజులు పోలీస్ పర్మిషన్ తీసుకొని పర్ణశాలల పండుగలు ఏర్పాటు చేసాం. పెద్ద పెద్ద బేనర్స్ ఇటు తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాలలో పెట్టాము. అది చూసి సహించలేని సాతాను మా నుండి వేరైపోయి బయటకు పోయిన వారి ద్వారా సర్వనాశనం చేసేసాడు. మీటింగ్స్ కూడా జరగనివ్వకుండా చేసేసారు. చాలా ఉద్రిక్తలకు దారితీసే పనులు చేసి గ్రామస్తులతో అల్లరి జనాంగముతో మాకు చాలా నష్టం కలుగజేసారు. అయితే మేము గొడవలకి వెళ్లడం ఇష్టంలేక కోర్టులో కేసు పెట్టాము. ఆ కేసు పోలీసుల ద్వారా ఎంక్వయిరీకి వస్తే అక్కడ జరిగినది అంతా అబద్ధం, అదేమీ లేదు అంటూ పోలీస్ వారికి లంచాలు యిచ్చి అబద్ధం (false case)గా చిత్రీకరించారు. అయితే వారు చెప్పింది + పోలీస్ వారు చేసిన ఎంక్వయిరీ తప్పు అని నిరూపిస్తూ జడ్జిగారి దగ్గర సాక్ష్యాధారములతో సహా చూపించి కేస్ రీ-ఓపెనింగ్ చేయించాము. మరలా అదే కేస్‌ని రీ-ఇన్వెస్టిగేషన్ చేయమని జడ్జిగారు పంపిస్తే, ఇప్పుడు యిబ్బందులు ఎదుర్కుంటున్నారు? అంటే లంచం చేసిన పని ఎలాగుందో చూడండి.

చేసినది చేసామని చెప్పకపోవడం తప్పుకాదా? నిజాన్ని అబద్ధమని నిరూపించడానికి ప్రయత్నించడం తప్పుకాదా? ధర్మశాస్త్రమెరిగిన వాళ్ళే ధర్మానికి కట్టుబడకపోతే అన్యుల సంగతి ఏముంటుంది? నిజమే మేమే చింపేసాము, మేమే అతని మీటింగ్స్ పాడుచేసాము, మేమే చెడు పత్రికలు వేసి పంచాము అని చెప్పే ధైర్యం వీళ్ళకి ఎందుకు లేదు? లంచం యివ్వకూడదని బైబిల్ చెపుతుంది గదా! మరి లంచం ఎందుకు ఇచ్చారు? (ఎందుకిస్తారో బైబిలే చెపుతుంది గదా!) భక్తులు, యషువ మెస్సీయ నామం ఉచ్చరించే పరిశుద్ధులు వీరు. సున్నతి సంబంధులు, అబ్బో! ఎంత గొప్పవారో? (తీతు 1:10,11) వీరికి వీరేసాటి. ఇలాంటి ఇంత గొప్ప పరిశుద్ధులు అబద్దాలు ఆడటం దేనికి? లంచాలు యివ్వడం దేనికి? అన్యులతో కలిసి దారులు మూయించడం, ఎదుటివారికి బాధలు కలిగించడం ఏమిటి? సాక్ష్యాధారాలు మా దగ్గర ఉన్నాయి కాబట్టి సరిపోతుంది లేకపోతే ఈ రోజు మా పరిస్థితి ఏమిటి?

-లంచం గురించి Indian Penal Code ఏమి చెప్తుందో చూద్దామా! సెక్షన్ 171E 171(A) చదివితే అర్థం అవుతుంది. Anti Corruption Beaureau పరమతండ్రి వాక్యమైతే Corruption తో సాతాను సత్యాన్ని అసత్యంగా మారుస్తూ నిజాన్ని అబద్ధంగా చిత్రీకరిస్తున్నది. ప్రజలకు నిజం తెలిసినా నిజం చెప్పరు. నిజం వైపు నిలబడరు గాని అబద్దాలనే చెపుతారు. అబద్ధికులకే తలవొగ్గుతారు. అందుకే సత్యానికి ఆటంకం కలుగుతుంది.

లంచం అనే ఆయుధం ద్వారా:

1. నిర్గమ 23:8..........................................మంచి మాటలను అపార్థము చేయిస్తారు
2. ద్వితీ 16:19..........................................నిజాన్ని చూడలేని గుడ్డివారినిగా చేస్తారు
3. కీర్తనలు 26:10..........................................దుష్కార్యమును జరిగింపచేస్తారు
4. సామెతలు 17:8..........................................యుక్తి కుయుక్తులు ప్రదర్శింపజేస్తారు
5. సామెతలు 17:23..........................................న్యాయమును చెరిపివేస్తారు
6. సామెతలు 29:4..........................................దేశమునే పాడుచేస్తారు
7. యెషయా 1:23..........................................న్యాయము అనేది జరగనివ్వరు
8. యెషయా 5:23..........................................తప్పుడు తీర్పులు చెప్పిస్తారు
9. యెహెజ్కేలు 22:12..........................................పరమతండ్రిని మర్చిపోయే ఈ పనులు చేస్తారు

గనుక లంచం అంటే సాతాను అని అర్థం అవుతుంది.

సెక్షన్ 171E ప్రకారం లంచం యివ్వడం, తీసుకోవడం కూడా చట్టపరంగా నేరము. లంచం ఇచ్చేవారు తీసుకునేవారు కూడా పరమతండ్రి దృష్టిలో నేరస్థులే:

గనుక లంచం అంటేనే సాతాను. కౌజుపిట్ట సేవకులు నిజమైన యావె సేవకులపై తిరుగుబాటు చేయడం, తీర్పరులుగా తప్పుడు తీర్పులు చేయడం, చస్తాము అని బెదిరించడం, సూసైడ్ నోట్లతో బ్లాక్‌మెయిల్ చేయడం, న్యూస్ మీడియాకు అప్పగిస్తాం అని దప్పాలు కొట్టడం, జైలుకు పంపిస్తాం అనడం, అనవసరమైన విషయాల్లో జోక్యం చేసుకోవడం, మందిరాలను వాళ్ళ వశం చేసుకోవాలని చూడడం, కౌజుపిట్టగాళ్ళను పాస్టర్లుగా నియమించడం, తప్పుడు సంఘాలు కట్టి పరమతండ్రి పేరుకే కళంకం తేవడం, డబ్బుకోసం విదేశీయుల్ని అడుక్కోవడం, అపోస్తలుల బోధకు వ్యతిరేకమైన సున్నతి మొ॥గు తప్పుడు బోధలు చేయడం, యాజకుడు కాకపోయినా యాజకుడుగా నటించడం, అన్యులైన దుష్టులతో కలిసి అబద్దాలు ఆడటం, అబద్ధసాక్ష్యాలు చెప్పడం, ఆడవాళ్ళను అడ్డుపెట్టుకొని నాటకాలు ఆడటం, యివన్నీ సాతాను చేష్టలే గాని పరమతండ్రి మెచ్చే కార్యాలు కావు. నేటికీ మారుమనస్సు లేని బ్రతుకు బ్రతుకుతూ, చేసిన తప్పుడు పనులకు పశ్చాత్తాప పడకుండా ప్రార్థనలు చేసినా, షబ్బాత్, పండుగలు ఆచరించినా, యషువ నామం ఉచ్చరించినా ఇలాంటి దుష్టులకు అగ్నిగుండమే గాని పరలోకం పరమతండ్రి యివ్వడు. ఇలాంటి నీచస్వభావము గలవారు ఇక మార్పుచెందరని వాక్యమే చెపుతుంది. యిర్మీయా 13:23, హెబ్రీ 6:4-8, ప్రకటన 2:21. ఇలాంటి పనికిమాలిన సాతాను జనాంగానికి ఎవరు సహాయపడినా, లేక వాళ్ళను బలపర్చ చూసినా, వీళ్ళకి తగిన శిక్ష వాళ్ళకీ ఉంటుంది. గోధుమల మధ్య గురుగులు వీళ్ళు. వాళ్ళ క్రియల వలనే వాళ్ళు ఎలాంటి వారు అనేది మనం తెలుసుకోవచ్చును. వీళ్ళు, వీళ్ళ సాతాను జనాంగం ఎంతసేపు అమాలేకీయుల వలె వెనక దెబ్బ కొట్టడమేగాని, పౌరుషము, రోషము కలిగిన ఇశ్రాయేలీయులవలె ముఖాముఖిగా యుద్ధం చేయరు, చేయలేరు. ఇలాంటి నీచస్వభావము కలిగిన వీరా! పరమతండ్రి యాజకులు? విశ్వాసులు? సమాజ పెద్దలు? ఈ కౌజుపిట్ట సంఘాలన్నీ గురుగు కట్టలు, వాటిలోని విశ్వాసులు అగ్నిగుండానికి కట్టెలు.

# విశ్రాంతిదినమును పరిశుద్ధముగా ఆచరించుటకు జ్ఞాపకముంచుకొనుము

సర్వాధికారి అయిన **యావె** ఆరు దినములలో భూమ్యాకాశములను, సమస్త జీవరాశులను, జలరాశులను అదేవిధంగా తన స్వరూపమందు నరుని సృజించిన తర్వాత ఏడవ దినమున విశ్రమించెను. కాబట్టి యెలోహీమ్ అయిన **యావె** ఏడవ దినమును ఆశీర్వదించి పరిశుద్ధపరచెను. ఏలయనగా దానిలో యెలోహీమ్ తాను చేసినట్టియు, సృజించినట్టియు తన పని అంతటినుండి విశ్రమించెను (ఆది 2:1-3). అప్పటినుండి అనగా సృష్ట్యారంభం నుండి ఏడవ దినమున విశ్రమించడం ప్రారంభమైనది. తన స్వకీయ సంపాద్యమైన ఇశ్రాయేలీయులకు మోషేద్వారా అనుగ్రహించిన ధర్మశాస్త్రములోని ఆజ్ఞలు, కట్టడలలో 10 ఆజ్ఞలుగా పేరుపొందిన ఆజ్ఞలలోని నాలుగవ ఆజ్ఞగా **విశ్రాంతిదినమును పరిశుద్ధముగా ఆచరించుటకు జ్ఞాపకముంచుకొనుడని** యెలోహీమ్ అయిన యావె ఇశ్రాయేలీయులకు ఆజ్ఞాపించడం జరిగింది. విశ్రాంతిదినమును ఎవరైతే అపవిత్రపరుస్తారో వారిని తన ప్రజలలోనుండి కొట్టివేస్తానని ఖండితంగా ఆజ్ఞాపించడం జరిగింది. యెలోహీమ్ అయిన యావె తనకు తన ప్రజలైన ఇశ్రాయేలీయులకు మధ్య సూచనగా విశ్రాంతిదినములను ఇవ్వడం జరిగింది. **(యెహెజ్కేలు 20:12, 13, 15, 19, 20,21)** ఆ విధముగా పరమతండ్రి ఆశీర్వదించి, పరిశుద్ధపరచిన విశ్రాంతిదినమును క్రైస్తవులెవరూ ఆచరించడం లేదు. ఎందుకు ఆచరించడం లేదు అని అడుగుతుంటే విశ్రాంతిదినము కేవలం యిశ్రాయేలీయులకొరకే గాని అన్యులకొరకు కాదని వాదిస్తున్నారు. ఇది 100% తప్పు. పరమతండ్రి విశ్రాంతిదినమును పరిశుద్ధముగా ఆచరించుటకు జ్ఞాపకముంచుకొనుమని మోషే ఇశ్రాయేలీయులకు ఆజ్ఞాపించినట్లే తాను నియమించిన విశ్రాంతిదినమును ఆచరించడానికి రండని ప్రవక్తయైన యెషయా ద్వారా అన్యులను పిలుచుచున్నాడు. విశ్రాంతిదినమును అపవిత్రపరచకుండా ఆచరించుచు ఆయన నిబంధనను ఆధారము చేసికొనుచు యావెకు దాసులై యావె నామమును ప్రేమించుచు ఆయనకు పరిచర్య చేయవలెనని ఆయన పక్షమున చేరు అన్యజనులను ఎంతగా ఆశీర్వదిస్తానని వాగ్దానం చేయుచున్నాడో మీరే గ్రహించండి:

**1. పరమతండ్రి యింటిలో, ఆయన ప్రాకారములలోను ఒక భాగము ఇవ్వడం జరుగుతుంది**
**2. కొడుకులు, కూతుళ్ళు అని అనిపించుకొనుట కంటె శ్రేష్ఠమైన పేరు అన్యులకు పెట్టబడుతుంది.**
**3. కొట్టివేయబడని నిత్యమైన పేరు అన్యులకు పెట్టడం జరుగుతుంది.**
**4. ఆయన పరిశుద్ధ పర్వతమునకు అన్యులను తోడుకొని వస్తానని వాగ్దానం చేయడం**
**5. పరమతండ్రియైన యావె తన ప్రార్థనా మందిరములో అన్యులను ఆనందింపజేస్తానని ఆయన బలిపీఠం మీద అన్యులు అర్పించు దహనబలులను ఆయనకు అంగీకారములు అవుతాయని వాగ్దానము చేయుచున్నాడు** (యెషయా 56:1-7)

అప్పుడు ఆయన మందిరం సమస్తజనులకు ప్రార్థనమందిరము అనబడుతుందని ప్రవక్తయైన యెషయా ద్వారా సెలవిచ్చుచున్నాడు. ఈ విధంగా పరమతండ్రియైన యావె అటు ఇశ్రాయేలీయులతోను ఇటు అన్యులతోను చేసిన నిత్య నిబంధనే "**విశ్రాంతిదినము**". ఈ విధంగా సృష్టి ఆరంభం నుండి విశ్రాంతిదినము మెస్సీయగారు, అపోస్తలులు కాలమువరకూ అంటే దాదాపు 3000 సం॥రాల పాటు నిరాటంకంగా కొనసాగుతూనే ఉంది. ఎ.డి 70లో రోమన్ చక్రవర్తి అయిన టైటస్ కాలములో జరిగిన గొప్ప హింసలో యరూషలేము సమూల ధ్వంసం చేయబడి, లక్షలాది ఇశ్రాయేలీయులు హతులైపోగా మిగిలినవారు ప్రపంచం నలుమూలలకు చెదరిపోయారు. అక్కడితో విశ్రాంతిదినములు, పండుగ నియామకకాలాలు అన్నీ నిలిచిపోయాయి. ఆ తర్వాత నుండి సాతాను మాయ మొదలైంది. సర్వలోకాన్ని మోసపుచ్చడానికి అపవాదియైన సాతాను రంగం సిద్ధం చేసాడు.

ఆదిలో హవ్వలో ప్రవేశించి ఆదామును మోసం చేసి వారిద్దరూ పరమతండ్రి ఆజ్ఞను మీరునట్లు చేసాడు. దానితో పరమతండ్రి ఆగ్రహానికి గురై మరణాన్ని కొనితెచ్చుకున్నారు. అక్కడినుండి మొదలుపెట్టి సాతాను ఎంతోమంది మనుష్యులను వాడుకుంటూ వారిచేత పరమతండ్రికి వ్యతిరేకమైన పనులు చేయిస్తూ వారి నాశనానికి కారణం అవుతూ ఉండేవాడు. పరమతండ్రియందు భయభక్తులు కలిగి తమ పూర్ణహృదయముతో ఆయనను ఆరాధించే కొంతమంది భక్తులు మాత్రమే వాడి వలలో పడకుండా తప్పించుకున్నారు. మిగిలినవారంతా వాడి వలలో పడిపోతున్నారు. సర్వలోక పాప పరిహారార్థం పరిశుద్ధాత్ముడైన యావెతండ్రి మానవునిగా జన్మించినపుడు ఆయనను మరణానికి అప్పగించడానికి ఆయన శిష్యులలోనే ఒకడైన ఇస్కరియోతు యూదాలో దూరాడు. కాని జీవాధిపతియైన యావె పునరుత్థానుడై ఆకాశమునకు ఆరోహణమైన తర్వాత పెంతెకోస్తు పండుగ రోజున యరూషలేములోని ఒక మేడగదిలో ఉన్న 120 మంది మనుష్యులపై పరిశుద్ధాత్మ అగ్ని జ్వాలలుగా వాలింది. 12మంది అపోస్తలులు పరిశుద్ధాత్మతోను, బలముతోను నిండుకొని అనేక మహాత్కార్యాలు, సూచకక్రియలు చేయడం పరమతండ్రి యొక్క వాక్కును బహు బలంగా ప్రకటించారు. యరూషలేము మొదలుకొని భూదిగంతములవరకు సువార్త ప్రకటించారు. వారి సువార్తవలన రక్షింపబడిన అన్యజనులు, ఇశ్రాయేలీయులతో పాటు విశ్రాంతిదినములలో సమాజమందిరములలో కూడుకొని యెలోహీం అయిన యషువ మెస్సీయను ఆరాధించేవారు. దీనిని చూసిన సాతాను ఎన్నో కుట్రలు కుతంత్రాలు పన్నినా వాడి పన్నాగాలు ఏమాత్రం ఫలించలేదు. పరిశుద్ధాత్మ శక్తితో నిండియున్న అపోస్తలుల ముందు వీడి ఆటలు సాగలేదు. దానితో ఏమి చేయాలో వీడికి పాలుపోలేదు. సమయం కోసం కనిపెట్టుకొని ఉన్నాడు. ఆ సమయం రానే వచ్చింది...

ఆది అపోస్తలులు వారి బోధయందు విశ్వాసముంచిన విశ్వాసులు గతించిన తర్వాత దాదాపు 300 సం॥రాల తర్వాత ఆత్మీయ విషయాలలో పెనుమార్పులు సంభవించాయి. రోమన్ చక్రవర్తులైన కాన్‌స్టంటైన్, జస్టీనియస్ మొ॥గు చక్రవర్తుల కాలంలో పరిశుద్ధ లేఖనాలను తమకిష్టానుసారముగా మార్చివేయడం జరిగింది. సూర్యదేవతారాధికులైన రోమన్‌లు పరమతండ్రియైన యావె యందు భయభక్తులు కలిగి ఉన్నట్లుగా ఉంటూ పరిశుద్ధలేఖనములలోని ముఖ్యమైన పరమతండ్రి నామము, ఆజ్ఞలు, కట్టడలు, నియామక కాలాలను తీసివేసి వారు పూజించే దేవతల పేర్లు, వారు ఆచరించే దేవతల పండుగలు చొప్పించారు. ముఖ్యముగా కాన్‌స్టంటైన్ చక్రవర్తి తానేదో గొప్ప కార్యం పరమతండ్రి కోసం తలపెడుతున్నానని తలంచి చాలా ఘోరమైన తప్పిదం చేసాడు. పరమతండ్రి ఆయనకు మనకు మధ్య సూచనగా నియమించిన విశ్రాంతిదినమును తీసివేసి ఆదివారం ఆరాధన ప్రవేశపెట్టాడు. ఆంగ్లములో మొదటి దినమును SUNDAY అంటారు. SUN అంటే సూర్యుడు అని అందరికి తెలుసు. ఈ విధంగా తనకున్న అధికార బలముచేత ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి వారిచేత ఆదివారం ఆరాధన చేయించాడు. ఈ విధంగా చేయుటచేత పరమతండ్రియొక్క నిబంధనను ప్రజలు మీరునట్లు చేసాడు. పరమతండ్రి ఆశీర్వదించి పరిశుద్ధపరచిన విశ్రాంతిదినమును సామాన్యదినముగా మార్చివేసి సామాన్యదినమైన మొదటిదినమునకు ప్రాధాన్యత కల్పించాడు. పూర్తిగా సాతాను చేత ప్రేరేపింపబడినవారై ఈ ఆదివారం ఆరాధనకు విశేషమైన ప్రాముఖ్యతను కల్పించడానికి లేఖనాలను మార్చిరాయించారు. అదీ చాలక వీళ్ళ సొంత రాతలను లేఖనాలలో చొప్పించారు. అలా వ్రాయబడినవే మార్కు 16:9-20 వచనములు. చాలా గ్రంథాలలో మార్కు 16:9-20 వచనములు ప్రాచీన రాత ప్రతులలో లేవు అని వ్రాయబడినవి. (NEW KING JAMES VERSION, పరిశుద్ధ బైబిల్ మొ॥నవి). మీలో ఎవరైనా ఈ విషయాలను పరిశీలించాలనుకుంటే మీరు మలికిపురం వచ్చినట్లయితే మీకు ఋజువులు చూపగలము. **ఆ రాజు మహోన్నతునికి విరోధముగా మాటలాడుచు మహోన్నతుని భక్తులను నలుగగొట్టును: అతడు పండుగ కాలములను న్యాయపద్ధతులను నివారణ చేయబూనుకొనును (దానియేలు 7:25)** అని ఎవని గురించి వ్రాయబడిందో ఆ రాజే కాన్‌స్టంటైన్

దిగ్రేట్!! పరమతండ్రి మోషే ద్వారా ఏర్పాటు చేసిన ఆశీర్వాదం, పరిశుద్ధతతో కూడిన విశ్రాంతి, నెలపొడుపు, పండుగల స్థానంలో విగ్రహారాధన సంబంధమైన ఆదివారం ఆరాధన, క్రిస్మస్, గుడ్‌ఫ్రైడే, ఈస్టర్, జనవరి 1 వంటి పండుగలు ప్రవేశపెట్టాడు కాన్‌స్టంటైన్. "యషువ మెస్సీయ"గా ఉన్న మన రక్షకుని నామమును ఐసస్ క్రిస్టోస్‌గా మార్చింది ఇతడే. ఈ ఐసస్ క్రిస్టోస్ తదనంతరం జీసస్ క్రైస్ట్‌గా, యేసుక్రీస్తుగా, ఈసామసీగా ఇలా భాష భాషకు మారిపోయింది.

ప్రియ సహోదరీ సహోదరులారా, మన పరమతండ్రియైన యావె లేఖనములలో వ్రాయబడిన విధంగానే ఈ లోకానికి వచ్చాడు. శరీరధారియైన యావె, యషువ మెస్సీయగా ఈ లోకంలో జీవించి లేఖనములలో వ్రాయబడిన విధముగానే ఆయన శ్రమపడి, చనిపోయి మూడవ దినమున లేచాడు. యషువ మెస్సీయ పస్కా పండుగనాడు పస్కా పశువుగా వధింపబడిన సంగతి లోకానికంతటికి విదితమే. పస్కా పండుగ నీసాను (మొదటినెల) 14వ తేదీన జరుగుతుంది. నీసాను 14వ తేదీన మరణించిన యషువ మెస్సీయ **యోనా ఏ విధంగా ఐతే తిమింగలము కడుపులో మూడు రాత్రింబగళ్ళు ఉన్నాడో** (మత్తయి 12:40) అదే విధంగా మూడు రాత్రింబగళ్ళు భూగర్భంలో ఉండి నీసాను నెల 17వ తేదీన సమాధినుండి తిరిగి లేచాడు. ఇది సత్యం. కాని ఆయన శుక్రవారం చనిపోయి ఆదివారం లేచాడని తప్పుడు తర్జుమాలు చేసి లోకాన్ని మోసం చేసారు. ఇదంతా ఎందుకంటే వీరు ప్రవేశపెట్టిన ఆదివారం ఆరాధనకు విశేషమైన ప్రాముఖ్యత కల్పించడానికే. ఈ విధంగా ఆదివారం పునరుత్థానదినం కాబట్టి ఆయనయందు విశ్వాసముంచిన వారందరు షబ్బాతుకు బదులుగా ఆదివారం కూడుకొని ఆయనను ఆరాధించాలని ఒక ఆజ్ఞ జారీ చేసారు. సత్యమందు ఆసక్తి కలిగినవారు ఎవరైన సరే గూగుల్‌లోకి వెళ్లి ఎన్‌సైక్లోపీడియాలను పరిశీలిస్తే ఈ మార్పులు చేర్పులు గురించిన నిజాలు కనపడతాయి. ఇంగ్లిష్ ట్రాన్స్‌లేషన్స్‌లో ప్రపంచ ప్రసిద్ధిపొందిన **"డేక్స్ ఇంటర్నేషనల్ బైబిల్"**లో మన రక్షకుడైన యషువ మెస్సీయ బుధవారం చనిపోయి శనివారం తిరిగి లేచాడని ఉన్నది. మీకు దగ్గరలో ఉన్న కాపీని పరిశీలించి చూడండి. లేనిచో బ్రదర్ ఐజక్ గారి వద్ద ఉన్న బైబిల్‌లో చూచి నిర్ధారించుకోండి. యషువ మెస్సీయ జీవించినంత కాలము తన వాడుక చొప్పున విశ్రాంతిదినమున సమాజమందిరమునకు వెళ్ళినట్లు వాక్యము చెబుతున్నది. అదేవిధంగా మరణించి తిరిగి లేచిన తర్వాత తన శిష్యులను పిలిచి ఏడవ రోజున విశ్రాంతిదినము ఆదివారమునకు మార్పు చేయుచున్నాను అని వారికి ఎటువంటి ఆజ్ఞ ఇవ్వలేదు. అదే విధముగా అపోస్తలులు కూడ తమ వాడుక చొప్పున విశ్రాంతిదినమున సమాజమందిరాలకు వెళ్ళేవారు. విశ్రాంతిదినమున సమాజమందిరములకు వెళ్ళి **యషువయే మెస్సీయ** అయి ఉన్నాడని లేఖనములు చూపి బోధించారే గాని విశ్రాంతి ఆయన ఆదివారం లేచాడు కాబట్టి ఏడవరోజు బదులు మొదటి రోజు ఆయనను ఆరాధించడానికి సమాజమందిరమునకు రండని బోధించలేదు. విశ్రాంతిదినమును ఆదివారమునకు మార్చినట్లు ఒక్క లేఖనము కూడా మనం కనుగొనలేము. ఇదంతా చదివిన తర్వాత మీకు స్పష్టంగా అర్థమయిందనుకొంటున్నాను. మార్కు సువార్త 16:9 వచనం ఎవరు వ్రాసారో! 9-20 వరకు వచనములు సాతానుచే ప్రేరేపించబడిన తర్జుమాదారులు వ్రాసి కలిపారు.

అంతేకాకుండా పరమతండ్రి ఆశీర్వదించి పరిశుద్ధపరచిన విశ్రాంతిదినమును విశ్వాసులు ఆచరించకుండా చేయడానికి మరికొన్ని లేఖనాలలో కూడా మార్పులు చేసి మొత్తానికి ఆదివారం అనే పదాన్ని ఇరికించారు. వీళ్ళు ఎన్ని ప్రయత్నాలు చేసినా పరమతండ్రి నిబంధనను మరుగుపరచలేకపోయారు. మనం కాని జాగ్రత్తగా ఆయా లేఖనభాగాలను పరిశీలిస్తే మోసం బయటపడుతుంది. మొదటిగా అ॥కార్య 20:7 వచనం చూద్దాం! **ఆదివారమున మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు, సౌలు మరునాడు వెళ్ళనైయుండి.....**ఈ లేఖనము చూపించి అదిగో అపోస్తలుడైన సౌలుగారు ఆదివారమునాడు ఆరాధన చేసి ఆరోజున రొట్టె ద్రాక్షారసం (ప్రభురాత్రి భోజనం) ఇస్తున్నారు. కాబట్టి మేము కూడా ఆదివారం ఆరాధన చేస్తున్నాము. ఆదివారమే రొట్టె ద్రాక్షారసం తీసుకుంటున్నాము అని వాదిస్తున్నారు. కాని వాస్తవముగా అక్కడ ఆదివారం ఆరాధన జరగడం లేదు, రొట్టె, ద్రాక్షారసం లను సౌలుగారు విశ్వాసులకు ఇవ్వడం లేదు. అక్కడ వారు తిన్న రొట్టె తాము రోజూ భుజించే రొట్టె కాని మెస్సీయ శరీరానికి సాదృశ్యమైన రొట్టె ఏమాత్రము కానేకాదు. అసలు మెస్సీయ శరీరానికి, ఆయన రక్తానికి సాదృశ్యంగా ఉన్న రొట్టె ద్రాక్షారసములను ఎప్పుడు తీసుకుంటారు? ఎప్పుడు తీసుకోవాలి? అన్న విషయాలు పరిశీలిస్తే మన రక్షకుడైన యషువ మెస్సీయ తన మూడున్నర సం॥రాల పరిచర్య కాలములో శిష్యులతో కలిసి పస్కాపండుగను మోషే ద్వారా నియమించబడిన ఆచారము ప్రకారమే ఆచరించారు కాని తన చివరి పస్కా పండుగ రోజున రొట్టె విరిచి తన శరీరమునకు సాదృశ్యముగాను, ద్రాక్షారసం తన రక్తానికి సాదృశ్యముగాను తీసుకొనుడని వారితో చెప్పెను. ఆ తర్వాత ఆయన తన శిష్యులకు కాళ్ళు కడిగెను. ఇదే తన చివరి పస్కా అని చెప్పి తన మరణమును జ్ఞాపకము చేసుకొనుటకై దీనిని చేయుడని వారికి ఆజ్ఞాపించాడు. ఆ తర్వాత ఆయన మ్రానుపై మరణించాడు. అప్పటినుండి అపోస్తలులు యషువ మెస్సీయను నమ్మిన యూదులు, అన్యులు ప్రతీ పస్కా పండుగ సమయములో ఆయన మరణమును జ్ఞాపకం చేసుకొనుచు రొట్టెను ద్రాక్షారసమును తీసుకొనుచు పాదప్రక్షాళనము కావించేవారు. ఇప్పుడు మనం చూసినట్లయితే (అ॥కార్య 20:1-16) అపోస్తలుడైన సౌలు పస్కా పండుగలో యషువ మెస్సీయ మరణమునకు సాదృశ్యముగా ఉన్న రొట్టె ద్రాక్షారసములను తీసుకొని పులియని రొట్టెల పండుగ (నీసాను 15-22) దినములైన తర్వాత ఓడ ఎక్కి ఫిలిప్పీలో నుండి బయలుదేరి త్రోయకు వచ్చారు. అక్కడనుండి తన మిషనరీ ప్రయాణము నిమిత్తము వేరే ప్రదేశములకు వెళ్ళవలసినవాడై త్రోయలో ఉన్న విశ్వాసులతో భోజనం చేయుటకు కూడియున్నప్పుడు సౌలు వారితో ప్రసంగించాడు. ఉన్న విశ్వాసులతో భోజనం చేయుటకు కూడియున్నప్పుడు సౌలు వారితో ప్రసంగించాడు. ఈ సందర్భముగా వారు తీసుకున్న రొట్టె సాధారణంగా వారుతమకు ఆహారముగా తీసుకునే రొట్టె మాత్రమే. అంతేకాని మెస్సీయ మరణానికి సాదృశ్యమైన రొట్టె ఎంతమాత్రమును కానేకాదు. ఈ విషయాన్ని మరుగుచేసి లేఖనాలలో ఏవారముల పేర్లు లేకపోయినా ఆదివారము మాత్రమే 20:7లో చొప్పించి, అక్కడ వ్రాయబడిన సాధారణ భోజనమునకు తీసుకునే రొట్టెను మెస్సీయగారి మరణానికి సంబంధించిన కార్యక్రమానికి ముడిపెట్టి అదిగో సౌలుగారు ఆదివారం ప్రభురాత్రి భోజనం ఆచరించారు అని తప్పుడు ప్రచారం మొదలుపెట్టి దానిని ప్రజలు నమ్మేలా చేసారు. ఆయన మరణించిన నీసాను 14వ తేదీన సాయంకాలమందు తీసుకోవాల్సిన రొట్టె, ద్రాక్షారసములను ప్రతీ ఆదివారం కొంతమంది, మరికొందరు రెండు ఆదివారాలకు ఒకసారి, ఇంకొందరు నెలకు ఒకసారి తీసుకుంటున్నారు. దీనివల్ల జరుగుచున్న నష్టం ఏమిటంటే ఒకటి మెస్సీయగారి అసలు మరణదినం కనుమరుగవడం, రెండవది పరిశుద్ధమైన ఆశీర్వాదంతో కూడిన విశ్రాంతిదినమునకు బదులు విగ్రహారాధన సంబంధమైన ఆదివారం ఆరాధన అమలులోనికి రావడం. ఈ మోసాలను విశ్వాసులు గమనించకుండా వీటిని కొనసాగిస్తూ పోవడం వల్ల పరమతండ్రి యొక్క ఆశీర్వాదాలకు దూరం అగుచున్నారు.

ఇక రెండవదిగా 1కొరింథీ 16:1,2 వచనాలను చూపించి ఆదివారంనాడు సౌలుగారు చందా పోగుచేయమన్నారు. కాబట్టి అపోస్తలుల కాలంలో ఆదివారం ఆరాధన జరిగింది అని వాదిస్తున్నారు. ఆ లేఖన భాగాలను చదివితే చాలా స్పష్టంగా మనకు అర్థం అవుతుంది. సౌలుగారు చందా ఎప్పుడు, ఎందుకు పోగుచేయమన్నాడో! సాధారణ విశ్రాంతిదినము రోజున ప్రజలు తమ కానుకలను ఒక పెట్టెలో వేసేవారు. ఆ కానుకలు ఆయా సమాజమందిరములలో సేవచేసేవారికి చెందుతాయి. అవి కాకుండా పరిశుద్ధుల కొరకై పరిచర్య నిమిత్తం సౌలుగారు తాను వెళ్లిన ప్రతీ ప్రదేశంలో ఆ యా ప్రదేశాలలో ఉన్న విశ్వాసుల నుండి చందా పోగుచేసేవారు. ఈసారి ఆయన వారియొద్దకు వచ్చిన తరువాత కాకుండా, తాను అక్కడికి రాకముందే ప్రతీఒక్కరు ఎవరికి వారే కొంత సొమ్ము నిల్వచేయమని చెప్పాడు. అప్పుడు సౌలుగారు వచ్చి ఆ సొమ్మును ఆయా ప్రదేశాలలో ఉన్న పరిశుద్ధుల పరిచర్యకొరకు పంపించేవారు. గతంలో అదేవిధంగా చేసారు. అ॥కార్య 11:27-30 వరకు చదివితే విషయం మొత్తం అర్థమవుతుంది. వాస్తవం ఇలాగుంటే ఇక్కడ కూడా ఆదివారం అనేమాటను పట్టుకొని ఆదివారం నాడు సౌలుగారు చందాపట్టమని చెప్పారు. కాబట్టి అప్పటినుంచే ఆదివారం ఆరాధన ఉంది అని మూర్ఖముగా మాటలాడుచున్నారు. ఇప్పుడు ఆదివారం చర్చిలలో ఆరాధనకు వెళ్ళినవారు కానుకలు అక్కడ వేస్తున్నారా? లేదా ఎవరికి వారే నిల్వ చేసుకుంటున్నారా? ఎంత అవివేకంలో ఉన్నారో ఈ ప్రజలు! పరిశుద్ధ గ్రంథంలో ఏ వారం పేర్లు లేకపోయినా ఒక్క ఆదివారం మాత్రం ఇరికించి అదిగో ఆదివారం రొట్టె విరిచారు, ఆదివారం చందాపట్టారు అని తప్పుడు బోధలు చేసి పరిశుద్ధమైన విశ్రాంతిదినమునాడు ఆరాధనను మానేసి విగ్రహారాధన సంబంధమైన ఆదివారంనాడు ప్రారంభించారు. ఆదివారం ఆరాధనకు సపోర్టుగా కొంతమంది కొన్ని రకాల వింత వాదనలు చేస్తున్నారు. కొంతమంది అన్నిరోజులు సమానమే కాబట్టి ఏ రోజైనా ఆరాధన చేయొచ్చు అంటున్నారు. మరి ఏ రోజైనా ఆరాధన చేయొచ్చు అనుకున్నప్పుడు ఒక్క ఆదివారం మాత్రమే ఎందుకు ఆరాధన చేస్తున్నారో వారికే తెలియాలి. రెండు చేతులూ సమానమే అని ఎడమ చేత్తో అన్నం తింటున్నామా? లేదే. అలాగే పరమతండ్రి కూడ కొన్ని రోజులను ప్రత్యేకంగా ఎంచి వాటిని ఆశీర్వదించి, పరిశుద్ధపరిచాడు. ఆయా దినములలో సమాజముగా కూడుకొని ఆయనకు ఆరాధించమని ఆజ్ఞాపించాడు. ఆ విధంగా మనం చేయాలి అంతేగాని తలతిక్క పనులు చేసి పరమతండ్రికి ఆగ్రహం రప్పించకూడదు. ఇప్పటికే ఆయన ఆగ్రహం రగులుకోవడం మొదలుపెట్టింది. కాబట్టి మీ బుద్ధికి తోచినవి చేయడం మాని పరమతండ్రి ఆజ్ఞాపించినవి చేయుడి. మరికొంతమంది అ॥కార్య 2:46 వచనాన్ని ఎత్తి చూపిస్తూ ఆది అపోస్తలుల కాలములో విశ్వాసులు ప్రతీరోజు యావెఆలయములో కూడుకున్నారు అని వాదిస్తున్నారు. కాబట్టి ఒక విశ్రాంతిదినం రోజు ఏంటి అన్ని రోజులూ ఆరాధన చేయొచ్చు అని తప్పుదోవ పట్టిస్తున్నారు. మరి అదేవిధంగా ఒక్క ఆదివారం మాత్రమే ఆలయానికి ఎందుకు వెళ్తున్నారు? మరి ప్రతిదినము ఆలయానికి వెళ్లాలి కదా అంటే సమాధానం చెప్పడం లేదు. అసలు ప్రతీరోజూ ఆలయానికి వెళ్తే వీళ్ళకు జీవనం ఎట్లా గడుస్తుంది వీళ్ళ పిచ్చి కాకపోతే! అది సాధ్యం కాదు కాబట్టే పరమతండ్రియైన యావె ఆరు దినములు కష్టపడి మన పని అంతయూ చేసుకొని ఏడవ దినమును విశ్రాంతి తీసుకొనమని ఆజ్ఞాపించాడు. ఆయనకంటే జ్ఞానవంతులా ఈ మనుష్యులు? మరి అ॥కార్య 2:46 సంగతి ఏమిటి అంటారా! ఆది అపోస్తలుల బోధవలన రక్షింపబడిన విశ్వాసులు ఏకాత్మ, ఏకహృదయం కలిగినవారై తమకు కలిగినదంతయూ తెచ్చి అపోస్తలుల పాదాల వద్ద ఉంచారు. వాటితో కొద్దికాలం పాటు వారు తమను తాము బలపరచుకొనుటకు పరమతండ్రిని ఆరాధించడానికి ఆయనను స్తుతించడానికి ఆలయంలోనూ, ఇంటింటా కూడుకొని సహపంక్తి భోజనం చేసారు తప్ప ఎల్లకాలం అదేవిధంగా కూడుకొనలేదు. ఆ తర్వాత యథావిధిగా విశ్రాంతిదినము రోజునే సమాజమందిరంలో కూడుకొనేవారు. లేఖనాలు శ్రద్ధగా చదివితే విషయం మీకు బోధపడుతుంది. పనీ పాటు లేకుండా ప్రతీరోజు ఆలయానికి వెళ్లి ఆరాధన చేయడం ఆదికాలంలో ఉన్న విశ్వాసులకైనా, నేటి కాలంలో ఉన్న విశ్వాసులకైనా అసాధ్యమే!! విశ్రాంతిదినము పరమతండ్రి ఆజ్ఞ. ఆదివారం కాన్‌స్టంటైన్ ఆజ్ఞ. వీటిలో దేనిని అనుసరిస్తారో మీరే తేల్చుకోండి. విశ్రాంతిదినం యూదులకు, ఆదివారం అన్యులకు అని బోధిస్తున్నారు ఇది పరమ చెత్త బోధ. **ప్రతీ అమావాస్యదినమునను ప్రతి విశ్రాంతిదినమునను నా సన్నిధిని మ్రొక్కుటకై సమస్తశరీరులు** (ఒక్క యూదులే కాదు) **వచ్చెదరు** (యెషయా 66:23) అని సైన్యములకు అధిపతియైన యావె సెలవిచ్చుచున్నాడు. మరి మీరు ఆయన మాట వింటారో లేక మీ బోధకుల మాట వింటారో మీ యిష్టం. ఇందులోని వాస్తవాలను మీ ముందు ఉంచడం వరకే మా బాధ్యత. మీరు నిజంగా పరమతండ్రిని ఆరాధించువారైతే, పరలోకరాజ్యంలో నిత్యం ఆయన సన్నిధిని సంతోషించాలనుకుంటే ఆదివారం ఆరాధనను మానివేసి విశ్రాంతిదినమును పరిశుద్ధంగా ఆచరించండి. అప్పుడు మీరు పరిశుద్ధులుగా పరిగణించబడతారు. పరమతండ్రి నుండి మెండైన దీవెనలు మీకు లభిస్తాయి. ఈ ఆదివారం ఆరాధన ప్రవేశపెట్టింది మనుష్యులే కాబట్టి మరలా మనుష్యులే విశ్రాంతిదినమునకు తమ ఆరాధనను మార్చాలి. మనం తలంచుకుంటే అదెంత సేపు?? ఇటీవలే సౌదీ అరేబియా ప్రభుత్వం గురు, శుక్ర వారాలుగా ఉన్న తమ వారాంతపు సెలవులను శుక్ర, శనివారాలుగా మార్చింది. అలాగే ఈ భూమిమీద ఉన్న ప్రభుత్వాలను తమ వారాంతపు సెలవును ఆదివారమునుండి శనివారమునకు మార్చితే చాలా ఉత్తమంగా ఉంటుంది. అట్లు చేయుటకు మంచి బుద్ధిని, ఆత్మీయ జ్ఞానమును పరమతండ్రియైన యావె మీకందరికి అనుగ్రహించును గాక. ఆమేన్!!

-బ్రదర్ పి. రాజు

## ఎడిటర్ నోట్

| | |
|---|---|
| ప్రియ పాఠకులకు షలోం. పత్రికను ఉచితముగా పొందుచున్నవారు తప్పక సం॥ర చందా రూ.100/- పంపి పత్రికను పొందవలెను. ఈ పరిచర్య ద్వారా బాప్తీస్మము పొంది సత్యములో నడచుచున్న సహోదరులు తప్పక పత్రిక పరిచర్యకై సహకరించవలెను. ఈ పత్రిక ప్రస్తుత కాలంలో కేవలం ఒక్క కుటుంబం ద్వారా మాత్రమే 2000 కాపీలు ప్రింట్ చేయబడుచున్నది. పుస్తకములు వ్రాయు సందర్భముగా మీ దశమభాగములను పంపించవలసి ఉన్నది. మన పరిచర్య ద్వారా బాప్తీస్మము పొంది సత్యములో నడుచుచూ దూరముగా ఉన్న సహోదరులు తమ కానుకలను ఆన్‌లైన్ ద్వారా పంపించవచ్చును. మన పరిచర్య కొరకై ప్రార్థించండి. | Isaac E. Kusuma<br>Online AcNo.30961655735<br>Bank Code 12696<br>State Bank of India<br>**MALIKIPURAM-533 253**<br>E.G.Dist |

Printed, Published and Owned by Isaac E. Kusuma and Printed at Ratna Offset, Malikipuram-533253. E.G.Dt. and Published at Malikipuram Editor Isaac E. Kusuma. All rights reserved